యును. కొందరు అందకత్తెలగు భార్యల వీడి యింకొక కురూపికి తన సర్వస్వము ధారపోసి యుండుటలేదా ! తాళిగట్టిన సుందరాంగినీకి తన మనస్సును రోకుల కర్పించుటలేదా ! అట్టిదీనికిని, అందమునకును సంబంధమేది !

దాసి:-అమ్మా నీసంగతి నాకు బాగుగ తెలిసియు యిట్లడిగినందుకు క్షమింపుము యీ ప్రకృతిని తెలిసికొనేశక్తి నీకేపాటియున్నదో అని యిట్లడిగితిని కాని వేరుగాదు.

రుక్మి:-ఓ ! మంచిపనిచేసితివి (అని బుగ్గను కొట్టును)

దాసి:-అయ్యో ! మాటలలో మనువుమరచి పోయినట్లు మనకు ప్రసంగమున పొద్దు పోవచ్చినది అదిగో వినుము ?

(తెరలో వైతాళికులు)

రవిశార్దూలము:-ప్రాక్షాగేంద్ర శిఖరాగ్రమునెక్కి లంఘించి యభ్రవనభాగజత విభ్రమాభ్రపదవి న్వర్తించి ఘనప్రాద్దునిం జవమొప్పారగ బట్టి నొక్కుకర దంష్ట్రిల్ముద్గ నస్త్రాద్రిపై నవల బోవ గదోచే తద్దిశను సాంధ్యారక్తంబ్రాపగల్.

(స శే షం)

(నా "రుక్మిణీకళ్యాణ" నాటకంలో కొంత భాగం, నాహక్కు)

# అమ్మవారి సంబరాలు

వి. వి. జోగారావు.

సాయంత్రం 5 గంటలయింది. ఊళ్ళో అమ్మవారి సంబరాలుగనుక ఒహమారటు పోదామనిపించింది. మెయిన్‌రోడ్డుమీద కొచ్చేసరికి వడ్డివధూటులు పొడకట్టేరు. ఒరియాస్త్రీలకు పండగకాని మరియేంకాని వచ్చిందీ అనేసరికి మొక్కడోస్తారెమో ఆ మెట్టచీరలూ, పచ్చచీరలూ, వాళ్ళు ఈరెండురంగులనూ specialise చేశినట్టవుపడుతుంది. ఈచీరలుకట్టి మొగానికి యెగ్రెగా పారాయణపూసి, కాళ్ళకింతమొక్కించి బగులు చేరతారు.

ఇంతలోకి గబగబ పదిమంది గుంటలు పరుగెత్తి మామీద పడబోయేరు. మేమెలాగో తప్పించుకొని యేమిటిరా గందరగోళం అనిచూశేసరికి ఎక్కడలేని చింకిచాపలూ, చెత్తా, గోనెలూ, గడ్డీ మంకెమెమో ఒంటినిండా పజేసుకొని ఒకేకోళ్ళ గంపను పట్టుకొని పరుగున ఒకడొస్తున్నాడు. ఈవేషమేమిటారా అని చింతిస్తూ దారంటపోతున్నా.

యింకొకడు ఆడవేషం వేసుకొని, కళ్ళదగ్గర రెండుకన్నాలుచేసి మొహాన్ని ఒకపసుపుగుడ్డ కట్టుకొని, ముక్కుదగ్గర ఒకచేత్తో చీపురుకట్ట పట్టుకొని దారిలోనే అమాయకుల కొక్కటి బుర్రమీద అంటించి, అద్దాన్నిచూపి వికారంగా నవ్వుకుంటూ వస్తూన్నాడు మావూరు అమ్మవారి సంబరాల్లో ఒహటిచిక్కు. అమాయకుడిలాగనీ, పల్లెటూరివాడిలాగనీ అవుపించామా మరి మర్యాద దక్కదు. మాకిష్టిగా దారంటే నస్తూన్నాడు, ఒకరథ[illegible] అ

మాయకంగా చూస్తూ ఇంతలో వచ్చిపడ్డాడు ఎక్కడనుంచోగాని, ఈగవ్రేకట్టుకున్నవాడు, బుర్రమీద, టప్పని అంటించి అద్దాన్ని చూపి, వెకిలి నవ్వునవ్వి ఒక్కనిముషంలో అదృశ్యమయ్యాడు. కిష్టిగాడికంతులేదు. "ఏవిరా వెధవా బుర్రతిరుగుతోందా, పోలీసువాళ్ళతో చెప్పియేంచేయిస్తానో చూడు ఏమేం" అని గర్జించాడు. ఏవిరా నీకు తగిలించాడేవిటి, హోలీ ఆటలో అంటిపండురా, కోపమెందుకు? జాగ్రత్తగావుంటే ఏమీరాదు. అని ఒదార్చాను. కాలుగాలిన పిల్లిలా అయ్యాడు పాపం నేచూశా కదా అని.

ఇక వంటినిండా మసిపూసుకొని, డప్పులు వాయించుకొంటూ చిట్టలు మోదుకుంటూ పొయ్యే నవర వేషాలకూ, ఒంటినిండా బూడిదపూసుకొని, పసుపు గుడ్డలు ధరించి పొయ్యే బావాజి వేషాలకూ పట్టె నామాలుగీసి, శాలువలుకప్పుకొని, రాగిచెంబులు పట్టుకొని పోయే సాతాని వేషాలకు, తెల్ల మల్లు తానులు కట్టుకొని పోయే విధవ వేషాలకు పరిమితి లేదు. ఈ ఊన్న విధవలు చాలక వేషాలు కూడానా అనుకున్నాను నేను. ఒకసెలుప్రాయిడు బొమ్మనిపట్టుకొని. నడ్డిబిగించుకొని "బాబూ నిన్నరాత్రి పుట్టేడు పీడు. మంత్రిసానికి డబ్బివ్వాలి ఏమయినా దయచేయించరా" అనివచ్చినవిధవ వేషాన్ని మాత్రించూస్తే నాకప్రియత్నంగా నవ్వొచ్చింది




మేంమెల్లగా ఈవేషాల అల్లరినుండి తప్పుకొని అమ్మవారిగుడిని చేరుకున్నాం. కొబ్బరికాయ పువ్వులుకొని లోపలికి పోయేం. ఎలక్ట్రిక్ కార్పొరేషన్ వాళ్ళ ధర్మమాఅంటూ లోన వెలుతురుకేం కొదవ లేకపోయింది. ఒక ఎత్తైన స్థానం మీద అమ్మవారి ఘటం పువ్వులతో అలంకరింపబడి ఉంది. అమ్మవారిముందర సుమారు ఎని

మిదిభాండాలున్నాయి. వాటిదగ్గరనే కొన్ని వత్తి
మిదలుకూడా ఉన్నాయి. ఆభాండాలలో నూనె
నెయ్యి, వేసి వత్తులుపెట్టి వెలిగించారు. కొన్ని
వత్తిమిదలలో ఉత్తి స్పిరిట్‌పోసి వెలిగించారు.
మేం కొబ్బరికాయలను కొట్టించి పైకొచ్చాం
దొమ్మిలోంచి తప్పుకొని.

ఇవతల పడేసరికి ఎవరో యిద్దరు ఒరియా
గుంటలు ఆడవేషాలు వేసుకొని నాట్యం చేస్తు
న్నారు. దీనిని ఒడ్డివాళ్ళు "చొక్కినట్టు" అం
టారు. ఈ "చొక్కినట్టు" చూశి విసుకొచ్చి
పాకం మెండుకలాగ ఆగుంటలని పాడుచేస్తు
నారా అని అనుకుంటూ మరోవేపు పోయాం
అక్కడ ఒక పెద్ద మూకఉంది "ఇదేమిటా" అని
చూశాను. అక్కడ ఒకచిన్న ఒడ్డినాటక మా
తోంది. అక్కడ మూడుఒడ్డివేషాలు కనపించా
యి ధనుర్ధరులై ఉండుటచేత రామూడూ, లక్ష్మ
ణుడూ. సీత అయిఉంటారనుకుంటాను. మగ్గు



గా నిలబడి ఆమెను భయపెట్టడానికి లంకించుకు
న్నాడు. కొంతవరకు అలానిలబడి ఒక్కగెంతు గె

ంకే మూడుజనపనార పిగ్గులున్నాయి. రాముల
క్ష్మణులలో ఒకడికి మూపై, యింకొకడికి యిర
వైఎనిమిదేళ్ళుంటాయి. సీతవేసినవాడు మా గ్రాం
తొమ్మిదేళ్ళవాడు. రాముడు నీలిమందు ముఖం
నిండా పూసుకున్నాడు. ఒడ్డినాటకాల్లో రాము
డికి నీలిమందు distinguishing mark లక్ష్మ
ణుడుకి పచ్చరంగూ రాముడు నీలిగాగులూ,
లక్ష్మణుడు పచ్చగాగులూ తగుల్చుకున్నారు.
రాముడేదో గొంతుక పిసుక్కుపోయినట్టు పాడు
తూ, సీత పక్కబాణంపెట్టి పాడుస్తున్నాడు. ఆసీ
తకి కన్నుగుడ్డి చేస్తాడేమో ననిపించింది. సీతసం
గతి చెప్పడం మరిచాను, కనుబొమలువరకూ
విగ్గూ, కళ్ళనికప్పేస్తు పెద్దనత్తూ సీతకమర్చబడి
ఉన్నయి. వాడెలా ఊపిరితీస్తునాడో అనత్తు ము
క్కుని కప్పేస్తూంటే. యింతలో పెద్దగందరగోళం
కాజొచ్చింది. ఎవరో యిద్దరువడ్డివాళ్ళు దెబ్బ
లాడుకొని ఆరాముడిమీద పడ్డారు. ఆరాముడి
విగ్గు టపుక్కున ఊడి కిందపడ్డ
ది. గాగుల్సు క్రిందపడేసరికి అ
ద్దాలు పైకొచ్చి చటుక్కిన నిలి
చిపోయింది. ఇలా ఈనాటకం
పూర్తిఅయింది అసందర్భంగా.

మేము మరోపక్క పోయా
ం. అక్కడఒకడుముఖానికి నల్ల
గా మసిపూసుకొని, బుర్రమీ
ద వకగోనె కప్పుకొని, కాళ్ళవర
కూవచ్చే Railwaycoat తొ
డుక్కొని, ఒకదిటి చేత్తోప
ట్టుకొని తయారయాడు. అతను
ఒకవడ్డిది పోతూంటే దారికడ్డం
ం తేను. అది తుళ్ళిపడి "వ్,మాలో!" అని
కేకేసి పారిపోయింది.

మరోదగ్గర మరోవిచిత్రం పొడకట్టింది. "పచ్చపెట్టె పచ్చపెట్టె" అని కేకలు వినబడ్డాయి. "ఇదేమిటిరా భగవంతుడా యిక్కడకూడా పచ్చపెట్టె తయారయిందా." అనుకొని మెల్లగా తప్పుకొని లోపలకిపోయి చూడునూ అదీ ఏక నాటకమే—అందులో పాత్రలుమాత్రం చిత్రంగా ఉన్నాయి. బొబ్బిలిరాజు, పరశురాంపాత్రో, గిరి మొదలైన వా పాత్రలు "చచ్చేంరా, దేవుడా" అనుకున్నాను. ఆఖరిపాత్ర వెనకాల ఒక పదిమంది Railway Pointsmen వేషాలతో "మాగతేంకాను బాబూ" అసి అరుస్తున్నారు కాలవైపరీత్యము.

ఒక రథాన్ని చూట్టానికని యిద్దరం తరువాత పోయాం. అరథంలో మహంకాళిబొమ్మ ఉంది. అన్నిస్థలాలకంటె యెక్కువజనం అక్కడే ఉన్నారు. మేము వెనుక నిలబడి చూస్తునాం. ఈసంబరాల్లో ఈరథాన్ని కట్టడంలో వాకిళ్లైపుణ్యమంతా చూపుతారు. ఎనిమిదడుగులు యెత్తుగా ఉందికాళి. ఆచేతులవడ్డాణంతో, ఆపుర్రెలపేరుతో, ఒకచేతితో బుర్ర, ఒకచేతితో రక్తపాత్ర పట్టుకొని, కాలితో ఈశ్వరున్ని తొక్కేస్తూ, భయాన్ని గొల్పుతూంది. ఒడ్డివాళ్ళందరూ ఆ బొమ్మని చూచి పెద్దగోలచేస్తూన్నారు. కొందరు రథాన్నెక్కి పైన గెంతుతూన్నారు వికృతంగా, చుట్టూఉన్న ఒడ్డిమూకనుంచి యేం కనబడక పోతే నేను కిట్టిగాణ్ని వీడి మరోపక్కకు పోయి చూస్తూన్నాను. ఇంతలోకి పెద్దగోలకా బొచ్చింది "ఏమిటిరా" అని చూతును, నలుగురు ఒడ్డివాళ్ళు కిట్టిగాడిచేతులని పట్టుకొన్నారు. "ఏమిటేమిటంటూ నేనక్కడకి పోయాను ఒక ఒడ్డివాడు "కిట్టిగాడు వాళ్ళాడదాన్నిలాగ"డని చెప్పాడు. "ఏమి చేశావురా" అని నేను వానిఅడిగాను. "నువ్వున్నావనుకొని భుజంమీదచెయ్యి వెయ్యబోయి ఒడ్డిదాని భుజంమీద వేయిశాన్న" నన్నాడు. అప్పుడు నేను జరిగినది గ్రహించి వాళ్ళను సమాధానపఱచి మెల్లగా వాణ్ణి అవతలకి తీసుకొచ్చాను. కొంతదూరం వెళ్ళాక" ఏమిరా వాళ్ళు తన్న లేదుకద " అని అడిగాను "ఆఒడ్డిది మాత్రం యిత్తడిగాజులతో పక్కలో పొడిచేసిందిరా" అన్నాడు. "ఏదిరా" అన్నా వాడు చొక్కాయెత్తిచూపేసరికి పక్కంతా చీఱుకుపోయి రక్తం చిమ్ముతూంది" చాందబీబీ, రాణియా, నాయకురాలు మొదలైనవాళ్లు యుద్ధం చేశారు కత్తులుపట్టి. ఈరోజులలో ఒడ్డివధూటులు కూడా అట్టే పోరాడుతూ ఆ Historical personages యొక్కపేరు నిలుపుతూన్నారు. కత్తులతోనూ కటారులతోనూ కాదు వాళ్ళ యుద్ధం. చేతులకు వేయించుకొన్న పదునుకాసలుగల ఇరవై ముప్పైగాజులతో. అవి వాళ్ళకి చాకుల్లా ఉపయోగపడతవి. ప్రస్తుతానికి మా కిట్టిగాడిపక్క, డేమేజయినది ఆబాకులతోనే.

మావూరి సంబరాల్లో జాగ్రత్తగా లేకున్నామంటే ఈబాకుపోట్లు తప్పవు. పౌరుషపడి వారికి రెండు తగిలించామా వారి మగవారితో యుద్ధం తప్పదు.

---